
# బొమ్మ



"నాన్నా, ఈ గులాబీ రంగు టెడ్డీ బేర్ చాలా బావుంది కదా! మనం తీసుకుందామా?" అని అడిగింది నా కూతురు.

"వద్దు సింధూ, నీకు ఇంతకంటే పెద్ద టెడ్డీబేర్ కొనిస్తాను. సరేనా?" అని అన్నాను నేను.

"ఊహు! నాకు పెద్ద బొమ్మలంటే భయం! నాకిదే కావాలి" అంది సింధు. ఆ బొమ్మ ఖరీదు 795 రూపాయలు! మేగజైన్లలో బొమ్మలు వేసుకుని బతికే నాలాంటివాడికి అది చాలా పెద్దమొత్తం. అలా అని మేమేమి పస్తులుండడం లేదు. 'అన్నం' సమస్యే కాదు... కాని మిగతావే!

మా తోటి ఉద్యోగి పెళ్ళి సందర్భంగా ఏదైనా బహుమతి కొందామని ఈ కొట్టుకి వచ్చాను. వస్తూ, వస్తూ సింధుని కూడ తీసుకురావడం పొరపాటైపోయింది. సింధు ఇంకా ఆశగా ఆ బొమ్మనే పట్టుకుని ఉంది. నిజాయితీగా ఉండడమే సింధు దగ్గిర బాగా పనిచేస్తుందని నాకు తెలుసు.

"సింధు పాపాయి, దీని ధర చూసావా? 795 రూపాయలు. అంటే ఐదు రూపాయలు తక్కువ ఎనిమిది వందలన్నమాట. నాన్న పర్సులో ఎన్ని రూపాయలు ఉన్నాయో చూడు... అరవై రూపాయలే ఉన్నాయి. కాబట్టి ఈ బొమ్మని మనం ఇప్పుడు కొనుక్కోలేము. కాని నీ పుట్టినరోజు నాటికి కొనిస్తాను. వచ్చే నెలలోనే కదా, సరేనా..." అని అన్నాను.

"ఒట్టు" అని అంది సింధు.

"ఒట్టు" అంటు మాటిచ్చాను.

మరుసటి రోజు సాయంత్రం నేను ఆఫీసు నుంచి రాగానే, సింధు గబగబా వచ్చి నా కాళ్ళను చుట్టేసుకుంది.



"నాన్నా, ఇంక 29 రోజులే..." అంది.

"దేనికమ్మా?" అని అడిగాను.

"నా పుట్టిన రోజుకి! గులాబీరంగు టెడ్డీబేర్ మనింటికి రావడానికీ!" ఉత్సాహంగా చెప్పింది సింధు.

ప్రతీ సాయంత్రం నేను ఇంటికి రాగానే రోజుల సంఖ్య గుర్తు చేయడం సింధుకి అలవాటుగా మారింది.

సింధు పుట్టిన రోజు నాటికి ఆ టెడ్డీబేర్‌ని కొనాలని నిర్ణయించుకున్నాను. కాని ఎలా? ప్రతీ నెలా నాకు కొంత అదనపు పని దొరుకుతుంది. ఏదైనా ప్రత్యేక సంచిక గాని, లేదా దినపత్రికలో కలర్-సప్లిమెంట్ గాని లేదా కనీసం కేలండర్ లేదా పోస్టర్‌లకు సంబంధించిన ఆర్ట్‌వర్క్ అయినా దొరుకుతుంది. వాటి ద్వారా వచ్చే కొద్దిపాటి అదనపు ఆదాయంతో మా కుటుంబంలో చిన్న-చిన్న సంతోషాలు- పిక్నిక్ లేదా సినిమాకి వెళ్ళడం లేదా మాలో ఎవరికైనా ఒక జత కొత్త బట్టలు కొనుక్కోడం లాంటివి- తీర్చుకుంటాం. ఈసారి అలాంటి పని ఏదైనా దొరికితే, ఆ వచ్చే డబ్బుతో సింధుకి టెడ్డీబేర్ కొనాలని అనుకున్నాను. కాని ఈ నెలలో అలాంటి అవకాశమేదీ కనిపించడం లేదు.

సింధు పుట్టినరోజు నాడు నేను చాలా భారమైన మనసుతో

ఆంగ్లమూలం: వరలొట్టి రంగసామి

అనువాదం: కొల్లూరి సోమశంకర్

కథ

నిద్రలేచాను. టెడ్డీబేర్ కొనడానికీ డబ్బు లేదు. ఎలా అయినా సరే డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాను. టిఫిన్ కూడ తినకుండా, తొందరగా బయల్దేరాను. సింధు నిద్రపోతోంది. సింధు గదిలోంచి నిశ్శబ్దంగా జారుకుందామనుకుంటూ, బయటికి వస్తుంటే, సింధు దుప్పటిలోంచి ముఖం బయటపెట్టి, "నాన్నా, నాకు శుభాకాంక్షలు చెప్పడం మర్చిపోయావు..." అని అంది.

"నా చిట్టితల్లికి పుట్టిన రోజు శుభాకాంక్షలు" అని గొణుగుతూ, పాప నుదుటిపైన చిన్నగా ముద్దు పెట్టుకున్నాను. నా కళ్ళ నీళ్ళు పాప ముఖంపైకి జారకుండా జాగ్రత్తపడ్డాను. గదిలోంచి బయటకు వచ్చేస్తుండగా, "నాకు తెలుసు నాన్నా, ఈరోజు నువ్వు నాకు గులాబీ రంగు టెడ్డీబేర్ తెస్తావు. నీ కోసం ఎదురుచూస్తుంటాను..." అని అంది సింధు. మౌనంగా ఆఫీసుకి బయల్దేరాను.

సాయంత్రమైంది. ఇంటికి బయల్దేరేముందు, మా సబ్-ఎడిటర్‌ని కలసి ఎనిమిదివందలు అడ్వాన్సు అడుగుదామని నిశ్చయించుకున్నాను. నెలాఖర్లో నా జీతంలో తగ్గించుకోమని చెబుతాను. కొన్ని నెలవారీ ఖర్చులను తగ్గించుకోవాల్సి వస్తుంది... అయినా పర్వాలేదు.

నా అవసరాన్ని సబ్-ఎడిటర్‌కి వివరించాను. అయితే అనూహ్యంగా ఆయనో ప్రతిపాదన చేసారు.

"చూడు, నువ్వు అడ్వాన్సు అడుగుతున్నావు. నేనేమో నీకు అదనపు ఆదాయం వచ్చే మార్గం సూచిస్తున్నాను. ఈ మూడు కథలకీ నువ్వు బొమ్మలు వేయాలి. నీకు తొమ్మిది వందలు ఇస్తాను. కాని ఈ బొమ్మలు ఈరోజు రాత్రికే ప్రెస్‌కి వెళ్ళిపోవాలి. అంటే నువ్వు ఇప్పటికిప్పుడు, ఇక్కడే కూర్చుని బొమ్మలు గీసివ్వాలి. నీలాంటి సమర్థుడికి అదేమంత కష్టమైన పనికాదులే! మహ అయితే రెండుగంటలు పడుతుంది. నువ్వు ఎనిమిది గంటలకల్లా డబ్బుతో వెళ్ళిపోవచ్చు. నీ కూతురు పుట్టినరోజును ఘనంగా జరుపుకోవచ్చు. ఏమంటావు?" అని అడిగారాయన.

నాకు గత్యంతరం లేదు.

నిజమైన చిత్రకారుడెవ్వడూ కాలపరిమితికి లోబడి మంచి బొమ్మలు గీయలేడు. పనిలో నిమగ్నమవగానే, నేను సమయం గురించి, సింధు పుట్టినరోజు గురించి, టెడ్డీబేర్ గురించి పూర్తిగా

మర్చిపోయాను. పని ముగించుకుని, డబ్బు తీసుకుని బయట పడేసరికి సమయం రాత్రి తొమ్మిది గంటలు దాటిపోయింది.

బహుమతి కొనడానికి గబగబా కొట్టుకు వెళ్ళాను. కాని అది అప్పటికే మూసేసి ఉంది. నిస్పృహగా ఇంటివైపు నడిచాను. ఇల్లు చేరిన మరుక్షణమే నా భార్య సింధు గురించి చెప్పుకొచ్చింది.


"పాపమండి! గుమ్మం దగ్గర చప్పుడైనప్పుడల్లా మీరేననుకుని బయటకు పరిగెత్తుకొచ్చింది. సాయంత్రం నుండి ఏమీ తినలేదు. 'నాన్న టెడ్డీబేర్ తీసుకొస్తారు. అప్పుడు నేను నాన్నా, టెడ్డీబేర్ కూర్చుని ఒకేసారి తింటాం...' అని అంది. ఇప్పుడే పడుకుంది."

నాకు బాధ, జాలి కలిగాయి. అన్నం తినాలనే కోరిక నశించింది. కాంప్లిమెంటరీ కాపీగా వచ్చిన ఓ పత్రికని నిరుత్సాహంగా తిరగేయసాగాను. అందులో ఏదో పోటీ ఫలితాలను ప్రకటించారు. విజేతలకి బహుమతి విలువకు సరిపోయే గిఫ్ట్ కూపన్లని ఇస్తామని, వాటిని కొన్ని ఎంపిక చేసిన కొట్లల్లో ఇచ్చి, తమకు కావల్సిన వస్తువులు తీసుకోవచ్చని తెలిపారు. వెంటనే నాకో ఉపాయం తట్టింది. ఓ ఛార్టుపైన, కొట్లో చూసిన టెడ్డీబేర్ బొమ్మని చిత్రించాను. దానికి చక్కగా గులాబీరంగు వేసాను. అయితే అలవాటుగా బొమ్మ కింద నా సంతకం చేసేసాను.

మా ఆవిడ కొన్న చాక్లెట్ల బాక్సు తీసుకుని, సింధుని నిద్ర లేపసాగాను. నా గొంతు వినగానే సింధు లేచి కూర్చుంది.

"సింధు పాపాయి, మళ్ళీ ఇంకోసారి నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నాను. ఇదిగో చాక్లెట్లు, ఇదిగో టెడ్డీబేర్. రేపు గాని లేదా మరో రోజు గాని ఈ గిఫ్ట్ కూపన్‌ని తీసుకువెళ్ళి కొట్లో అంకుల్‌కి ఇస్తే, నీకు నిజం టెడ్డీబేర్‌ని ఇచ్చేస్తారు..." అని చెప్పాను.

సింధు నన్ను చూస్తూ ఆలోచించసాగింది. కాసేపయ్యాక, "నా మనసు మార్చుకున్నాను నాన్నా, నువ్వు వేసిన ఈ బొమ్మ చాలా బావుంది. ఇంతమంచి బొమ్మని, షాపు అంకుల్‌కి ఎందుకు ఇవ్వాలి? వద్దు. నాకు ఆ గులాబీరంగు టెడ్డీబేర్ వద్దు. నువ్వు వేసిన ఈ బొమ్మే కావాలి. ప్రపంచంలోని ఏదిచ్చినా, దీన్ని మాత్రం నేను వదులుకోను..." అని చెప్పింది స్థిరంగా.
ఈ సమాధానం వినగానే నాకెంత సంతోషం వేసిందంటే... అంతర్జాతీయ పోటీలలో నా చిత్రానికి ప్రథమ బహుమతి వచ్చినా కూడ నేనంతగా సంబరపడనేమో!



"నాన్నా, ఈ బొమ్మని నువ్వే వేసావు కదూ?" అని అడిగింది సింధు. నేను తలూపాను. అంతకుముందే నేను మా ఆవిడకి నా పథకం వివరించాను. సింధు ఎప్పుడైతే కొట్టుకి వెళ్ళి నిజం టెడ్డీబేర్‌ని తీసుకోవాలనుకుంటుందో ఆరోజు మా ఆవిడ సింధుకి తెలియకుండా, కొట్టు యజమానికి ఆ బొమ్మ ఖరీదు చెల్లిస్తుంది. ఆయనేమో సింధు గిఫ్ట్ కూపన్‌ని ఇవ్వగానే నిజం టెడ్డీబేర్‌ని ఇచ్చేయాలన్నమాట! ఇదీ నా ఆలోచన.

సింధు ఛార్టుమీద వేసి ఆ బొమ్మని చూసి చాలా సంబరపడింది. దాన్నే తదేకంగా చూస్తుండిపోయింది.

"నాన్నా, ఇది దాదాపు మనం కొట్లో చూసిన బొమ్మలానే ఉంది. థాంక్స్ నాన్నా, ఇంతమంచి బొమ్మ ఇచ్చావు..." అని అంది.

మరుసటి రోజు సాయంత్రం ఆఫీసు నుంచి రాగానే టెడ్డీబేర్ గురించి మా ఆవిడని అడిగాను.

"ఎందుకో ఏమో, సింధు టెడ్డీబేర్ గురించి అడగలేదు" అని చెప్పింది మా ఆవిడ.

నాకు ఆశ్చర్యం వేసింది. నేనే స్వయంగా సింధుని ఆ కొట్టుకి తీసుకువెళ్ళి, బొమ్మని కొనిస్తే మంచిదేమో అని అనిపించింది.


"సింధు పాపాయి, మనం ఆ కొట్టుకు వెళ్ళి నిజం టెడ్డీబేర్‌ని తెచ్చుకుందామా?" అని అడిగాను.

సింధు నన్ను చూస్తూ ఆలోచించసాగింది. కాసేపయ్యాక, "నా మనసు మార్చుకున్నాను నాన్నా, నువ్వు వేసిన ఈ బొమ్మ చాలా బావుంది. ఇంతమంచి బొమ్మని, షాపు అంకుల్‌కి ఎందుకు ఇవ్వాలి? వద్దు. నాకు ఆ గులాబీరంగు టెడ్డీబేర్ వద్దు. నువ్వు వేసిన ఈ బొమ్మే కావాలి. ప్రపంచంలోని ఏదిచ్చినా, దీన్ని మాత్రం నేను వదులుకోను..." అని చెప్పింది స్థిరంగా.

ఈ సమాధానం వినగానే నాకెంత సంతోషం వేసిందంటే... అంతర్జాతీయ పోటీలలో నా చిత్రానికి ప్రథమ బహుమతి వచ్చినా కూడ నేనంతగా సంబరపడనేమో!

ప్రపంచంలో ఉన్న అన్ని గులాబీరంగు టెడ్డీబేర్‌లని కొనేసి, నా చిన్నారి యువరాణి పాదాల వద్ద ఉంచాలని నాకు బలమైన కోరిక కలిగింది.

## మీరు కూడా...



ఆనంద్ తన ఆఫీసులో చాలా పనులు పెండింగ్‌లో వున్నాయని, దానికి కారణం 'ఆఫీసులో చాలామంది నిద్రపోవడమేనని' తెలుసుకున్నాడు. ఎవరు నిద్రపోయినా చెప్పమని గోపిని ఉద్యోగానికి పెట్టాడు. మరుసటిరోజు ఉదయమే గోపి వచ్చి ఆనంద్‌తో-

"సార్! నిన్న ఆఫీసులో నలుగురు నిద్రపోయారండి"

"ఆ విషయం నిన్ననే ఎందుకు చెప్పలేదు. వెంటనే పనిష్మెంట్ ఇచ్చేవాడిని కదా!" అన్నాడు ఆనంద్ కోపంగా.

"చెబుదామని మీ కాబిన్‌కి వచ్చాను సార్! కానీ మీరు కూడా నిద్రపోతున్నారు. డిస్టర్బ్ చేయడం ఎందుకని చప్పుడు చేయకుండా వెళ్ళిపోయాను."